తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

బుధవారం 07, ఆగస్టు 2024

ఎడిటర్: బక్క రవీందర్

www.dailyreporttelugu.com/

సమస్య ఏదైనా

దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిర్భయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707

# తెలంగాణకు భారీ పెట్టుబడులు

◆ వీ హబ్‌లో భారీ పెట్టుబడులు ◆ మహిళ పారిశ్రామిక వేత్తలకు నిధుల వరద ముందుగా రూ.42 కోట్ల పెట్టుబడులు ◆ రాబోయే అయిదేండ్లలో స్టార్టప్‌లలో మరో రూ.839 కోట్లు ◆ రేవంత్ అమెరికా పర్యటనలో మరో పెద్ద కంపెనీతో ఒప్పందం ◆ ఫ్యూచర్ సిటీ ఇండియాకు కొత్త చిరునామా తెలంగాణ ◆ తెలంగాణ అంటేనే వ్యాపారం.. ◆ ఆర్సీసియం విస్తరణ.. హైదరాబాద్‌లో మరిన్ని ఉద్యోగాలు

## – రూ.839 కోట్ల పెట్టుబడికి కర్రా హెూల్డింగ్ ఓకే

**అమెరికా :** అమెరికాకు చెందిన వాల్ష్ కర్రా హెూల్డింగ్స్ తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధపడింది. రాబోయే అయిదేండ్లలో వీ హబ్లో రూ.42 కోట్ల (5 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రాబోయే ఐదేళ్లలో వీ హబ్ తో పాటు తెలంగాణలో నెలకొల్పే స్టార్టప్లలో దాదాపు రూ.839 కోట్ల (వంద మిలియన్ డాలర్ల) పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. వాల్ష్ కర్రా కంపెనీకి చెందిన ఫణి కర్రా, గ్రేగ్ వాల్ష్, వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ప్రభుత్వం మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వీ హబ్ ను ఏర్పాటు చేసింది. తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా వాల్ష్ కర్రా ప్రతినిధులను అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే తెలంగాణ సామర్థ్యాన్ని చాటిచెపుతున్నారని, పారిశ్రామిక రంగంలో మహిళల అభివృద్ధి సమాజంలోని అసమానతలను తొలిగిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మహిళలకు సాధికారత లేకుంటే ఏ సమాజమైనా తన సామర్థ్యాన్ని సాధించలేదని అభిప్రాయ పడ్డారు. వాల్ష్ కర్రా హెూల్డింగ్స్ కంపెనీ అమెరికా, సింగపూర్ నుంచి పని చేస్తుంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సహకారంతో పెట్టు బడిదారులు గ్రెగ్ వాల్ష్, ఫణి కర్రా దీన్ని నిర్వహిస్తున్నారు. రాబోయే శతాబ్దానికి సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించేందుకు అవసరమైన పెట్టుబడి అవకాశాలను వృద్ధి చేయాలనేది కంపెనీ సంకల్పం. కొత్త ఆవిష్కరణలు, స్థిరత్వంతో పాటు లాభదాయకమైన సంస్థలకు ఈ కంపెనీ మద్దతు ఇస్తుంది. వీటిలో పెట్టుబడులు పెట్టి కార్యకలాపాల విస్తరణతో పాటు స్థిరమైన భవిష్యత్తు నిర్మించేందుకు సహకరిస్తుంది. వీ హబ్ తో ఒప్పందం సందర్భంగా గ్రెగ్ వాల్ష్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో మరో అడుగు ముందుకు పడిందని అన్నారు. పెట్టుబడులతో పాటు పట్టణా లతో పాటు గ్రామీణ తెలంగాణలోనూ ప్రభుత్వంతో కలిసి వివిధ కార్యకలాపాలు చేపట్టి నమ్మకమైన భాగస్వామ్యం పంచుకుంటామని ప్రకటించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కెరీర్ ప్రారంభించి అంతర్జాతీయ స్థాయికి చేరగలి గానని, మన దేశం, రాష్ట్రం పట్ల కృతజ్ఞతను చాటుకునే అవ కాశం దొరికిందని ఫణి అన్నారు. తమ పెట్టు బడులు, తమ సంస్థ భాగస్వామ్యం తప్పకుండా సానుకూల ప్రభావం చూపుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా పారిశ్రామికవేత్తలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లు రూపొందించడా నికి ఈ పెట్టుబడులు ఉపయోగపడుతాయని వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ్ల తెలిపారు.

**గద్దర్ కు నివాళి..**

కవి, గాయకుడు, సామాజిక ఉద్యమకారుడు, ప్రజా యుద్ధనౌక స్వర్గీయ గద్దర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళులర్పించారు. ఈ మేరకు అమెరికా నుంచి సీఎం రేవంత్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'రాజరికం కత్తి మీద నెత్తురుల గాయమా.. దొరవారి గడులల్లో నలిగిపోయిన న్యాయమా..' అంటూ పాటలతోనే పోరు బాటలు వేసిన నిఖార్సైన తెలంగాణ వాది, పొడుస్తున్న పొద్దులో వినిపించే ప్రజా విముక్తి గీతం గద్దరన్న అని ఒక సందేశంలో ముఖ్యమంత్రి కొనియాడా రు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గద్దర్ పేరిట సాంస్కృతిక–సినీ అవార్డులను నెలకొల్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**జయశంకర్ సార్‌కి అంజలి..**

తెలంగాణ సాధనే ధ్యేయంగా జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంవత్ రెడ్డి ఆ మహనీయుడికి నివాళి అర్పించారు. 'ఒకరిని యాచించడం కాదు.. ఇక్కడి ప్రజలే శాసించే తెలంగాణ కావాలి'

మిగతా 2లో





## బంగ్లాదేశ్ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాం: కేంద్రం

◆ బంగ్లాదేశ్‌లో హింసాత్మకంగా రిజర్వేషన్ కోటా నిరసనలు
◆ ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా
◆ నేడు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్రం



**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల కోటా నిరసనలు హింసాత్మక రూపుదాల్చి, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌లో తలదాచుకోవా ల్సి వచ్చిన నేపథ్యంలో... భారత కేంద్ర ప్రభుత్వం నేడు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అధ్యక్షతన ఈ భేటీ జరిగింది. ఈ అఖిలపక్ష సమావేశం అనంతరం కేంద్రమంత్రి జైశంకర్ స్పందించారు. పొరుగుదేశం బంగ్లాదేశ్ లో పరిణామాలను కేంద్రం నిశితంగా

మిగతా 2లో

## అక్రెడిటేషన్‌లో ఏబీసీడీ కేటగిరీలేంటి?

◆ అక్రెడిటేషన్ విధానంపై హైకోర్టు సీరియస్
◆ జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు
◆ రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టేసిన ధర్మాసనం
◆ షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు
◆ రెండు నెలల్లో మార్గదర్శకాలు రూపొందించాలి
◆ పారదర్శకంగా, హేతుబద్ధంగా ఉండాలని ప్రభుత్వానికి సూచన




**హైదరాబాద్ :** చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ మంగళవారం తీర్పు ఇచ్చింది. చిన్న వార్తా పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం సరికాదని హైకోర్టు పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో

మిగతా 2లో

## భగ్గుమన్న బంగ్లా!



◆ రాజీనామాచేసి పరారైన ప్రధాని
◆ నియంతపాలన వద్దంటూ ఆందోళనలు
◆ సైనిక పాలన కూడా వద్దని ఆగ్రహం ◆ రాజధాని ఢాకాలో అగ్గి మంటలు
◆ ప్రభుత్వ ఆస్తులకు నిప్పుపెట్టిన నిరసనకారులు ◆ తగలబడుతున్న భవంతులు
◆ బంగ్లా మాజీ కెప్టెన్ ఇంటికి నిప్పు ◆ పలువురు ప్రజాప్రతినిధుల ఆస్తులు ధ్వంసం
◆ మృతుల సంఖ్య 109కి చేరిక ◆ ఉద్యమంలో 409 మంది బలి
◆ హెూటల్‌కు నిప్పు... 24 మంది సజీవదహనం!

2

## కవిత డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరణ

2

## విద్యా సంస్థలలో హిజబ్ నిషేధంపై విచారణ చేపట్టనున్న సుప్రీం

## ఫిజీ దేశపు అత్యున్నత పౌర పురస్కారం అందుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

◆ పసిఫిక్ దేశాల్లో పర్యటిస్తున్న భారత రాష్ట్రపతి
◆ ఫిజీ పర్యటనలో ముర్ముకు విశిష్ట గౌరవం
◆ 'కంపానియన్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ఫిజీ' ప్రదానం



2

## ఏపీలో యూట్యూబ్ అకాడమీ...

◆ గూగుల్ తో చర్చించిన సీఎం చంద్రబాబు
◆ యూట్యూబ్ సీఈవో, గూగుల్ ఆసియా పసిఫిక్ హెడ్ తో చంద్రబాబు సమావేశం
◆ ఈ ఆన్ లైన్ సమావేశం ఎంతో సంతోషం కలిగించిందంటూ ట్వీట్
◆ మీడియా సిటీ ప్రస్తావన తెచ్చిన ముఖ్యమంత్రి



2

## బంగ్లాదేశ్ అల్లర్లలో విదేశీ హస్తం ఉందా? : రాహుల్ గాంధీ



2లో

# తెలంగాణకు భారీ పెట్టుబడులు

అన్న జయశంకర్ గారి మాటల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, పెద్ద సారు కోరుకున్న విధంగా తెలంగాణలో ప్రజాస్వామిక సంస్కృతిని ప్రజా ప్రభుత్వం తిరిగి నిలబెట్టిందని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం కొలువైన తర్వాత మొదటి కేబినెట్ సమావేశంలో తొట్టతొలి నిర్ణయంగా జయశంకర్ సార్ స్వస్థలం అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా గుర్తించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు రేవంత్ .. తెలంగాణలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమల అవసరాలు, అభిరుచికి అనుగుణంగా తమ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తుందని ప్రకటించారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ నేడు అక్కడ పారిశ్రామిక వేత్తలతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఫార్మా, ఐటీ, టెక్నాలజీ, ఈవీ, బయోటెక్, షిప్పింగ్ రంగాల్లో పేరొందిన కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఛైర్‌పర్సన్‌లు, సీఈవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామిక క్లస్టర్లుగా విభజించి, అభివృద్ధి చేసేందుకు రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలు, తెలంగాణ చరిత్రపై ముఖ్యమంత్రి ప్రజంటేషన్ ఇచ్చారు అమెరికాలో ఉన్న వ్యాపార అవకాశాలన్నీ తెలంగాణలో ఉన్నాయని, చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనేది తమ సంకల్పమని అన్నారు. తెలంగాణ అంటేనే పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తామని చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను ఈ సందర్భంగా సీఎం వివరించారు. త్వరలోనే హైదరాబాద్లో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇది భారత దేశపు భవిష్యత్తుకు చిరునామాగా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు. దేశంలోనే జీరో కార్బన్ సిటీ ఇక్కడ ఏర్పడతుందని అన్నారు. ఫ్యూచర్ సిటీలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్తో పాటు, మెడికల్, టూరిజం, స్పోర్ట్స్, సాఫ్ట్‌వేర్, ఫార్మా విలేజ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ రాష్ట్ర అభివృద్ధితో పాటు పరిశ్రమలకు సిరుల పంట పండిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణను సులభతరం చేస్తామని సీఎం ప్రకటించారు. అటువంటి సరికొత్త ఆలోచనలతోనే కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు..తన మనసులోని మాటలతో పాటు తమ ప్రభుత్వం ఏం కోరుకుంటుందో.. తన రాష్ట్ర ప్రజల ఆకాంక్షలేమిటో వెల్లడిస్తానంటూ అందరినీ ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి హోదాలో ఇది తన మొదటి అమెరికా పర్యటన అని.. ఇక్కడి నుంచి వీలైనన్ని పెట్టుబడులు తెలంగాణకు తీసుకెళ్లాలలన్నదే తన లక్ష్యమని ప్రకటించారు. పెట్టుబడుల గమ్యస్థానంగా దేశంలోనే అందరినీ ఆకర్షిస్తున్న తెలంగాణకు ఉన్న అనుకూలతలన్నింటినీ ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. ఇప్పటికే సాఫ్ట్‌వేర్, లైఫ్-సైన్స్, ఫార్మా రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలలో బలమైన పునాదులు వేసుకుందని చెప్పారు.కోవిడ్ను అధిగమించేందుకు మిలియన్ల కొద్దీ వ్యాక్సిన్‌లను తయారు చేసి ప్రపంచానికి సాయం చేసిందని అన్నారు. తెలంగాణలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని, అద్భుతమైన ప్రతిభ సంపద సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమమైన మద్దతును అందిస్తుందని ప్రకటించారు. నిజాంలు నిర్మించిన 425 సంవత్సరాల పురాతనమైన హైదరాబాద్, ఇంచుమించుగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో సమకాలీనంగా ఉండటం ఆసక్తి రేపుతోందని అన్నారు. అభిరుచితో పాటు అద్భుతమైన దూరదృష్టితో తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ప్రపంచ పారిశ్రామికవేత్తలందరూ ఒకసారి తెలంగాణకు రావాలని, హైదరాబాద్ నగరాన్ని సందర్శించాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. హైదరాబాద్లో ఉన్న అనుకూలతలతో పాటు అక్కడున్న అవకాశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కలిసికట్టుగా గొప్ప భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణను చైనాకు ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి దార్శనికతను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రపంచంలోనే టాప్ టెన్ సిటీల్లో ఒకటిగా హైదరాబాద్ను అభివృద్ధి చేస్తామని, ఆ దిశగా రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించారు. ఈ సమావేశం తెలంగాణలో కొత్త పెట్టుబడులకు మరింత ఊతమిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.కార్నింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాల్డ్ వెర్క్లెరెన్, కేకేఆర్ పార్టనర్ దినేష్ పలివాల్, సిగ్నా ఇంటర్నేషనల్ పబ్లిక్ పాలసీ హెడ్ ఎక్రమ్ సర్వర్, న్యూజెర్సీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బిల్ నూనన్, సేఫ్‌పీ గ్రూప్ ఛైర్మన్ ఎస్వీ అంచన్, టిల్మాన్ హోల్డింగ్స్ ఛైర్మన్ సంజీవ్ అహుజా, అమ్నీల్ ఫార్మా కో సీఈవో చింటూ పటేల్, జేపీ మోర్గాన్ చేజ్ ఈడీ రవి లోచన్ పోలా, ఆక్వాటెక్ వైస్ ప్రెసిడెంట్ (ఫైనాన్స్) సుబ్బారావు, యాక్సెంచర్ ఎండీ అమిత్కుమార్, డెలాయిట్ ఎండీ పునిత్ లోచన్, హాబిట్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వీర బుద్ధి, బీఎన్వై మెల్లన్ ఎండీ అట్లూరి, పేస్ యూనివర్సిటీ డీన్ డా. జోనాథన్ హిల్, అకుజెన్ చీఫ్ సైంటిఫిక్ హెడ్ అరుణ్ ఉపాధ్యాయ, ఎస్ అండ్ పీ గ్లోబల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ స్వామి కొచ్చెర్లకోట, ఇంటర్కాంటినెంటల్ ఎక్స్ఛేంజ్ ఎండీ అశ్విని పన్సే ఈ సమావేశంలో పాల్గొన్నారు.టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్ లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికాలో పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్ లో తమ ఆఫీసును విస్తరించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సెసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్ట్రాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్యస్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది.ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు.సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో హైదరాబాద్ ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు.

# బంగ్లాదేశ్ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాం: కేంద్రం

గమనిస్తోందని తెలిపారు. బంగ్లాదేశ్‌లో ఉంటున్న భారత పౌరుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అన్ని పార్టీల ప్రతినిధులకు వివరించినట్టు వెల్లడించారు. బంగ్లాదేశ్ అంశంలో కేంద్రం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీల నుంచి ఏకగ్రీవంగా మద్దతు లభించిందని జైశంకర్ ఓ ట్వీట్ లో తెలిపారు. బంగ్లాదేశ్ లో దాదాపు 20 వేల మంది భారతీయులు ఉన్నారని, వారిలో అత్యధిక శాతం మంది విద్యార్థులేనని జైశంకర్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వం జారీ చేసిన హెచ్చరికతో 8 వేల మంది విద్యార్థులు స్వదేశానికి తిరిగొచ్చారని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్ సైన్యంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, అక్కడ చోటు చేసుకుంటున్న మార్పులపై సమాచారం సేకరించి, ఆ మేరకు తదుపరి ప్రకటన చేస్తామని వివరించారు. కాగా, నేటి అఖిలపక్ష సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, డీఎంకే నేత టీఆర్ బాలు, సమాజ్ వాదీ పార్టీ నుంచి రామ్ గోపాల్ యాదవ్, తృణమూల్ నేత సుదీప్ బందోపాధ్యాయ్, బీజేడీ నేత సస్మిత్ పాత్రా, ఇతర పార్టీల లోక్ సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. బంగ్లాదేశ్ పరిస్థితులపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్‌కు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నలు సంధించారు. వాటికి కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రశ్నలు సంధించారు. ఢాకాలో అధికార మార్పిడి నేపథ్యంలో దౌత్యపరమైన పరిణామాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం వద్ద స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహం ఏమైనా ఉందా? అని రాహుల్ అడిగారు. జైశంకర్ స్పందిస్తూ... బంగ్లాదేశ్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, అందుకు అనుగుణంగా మన చర్యలు ఉంటాయని సమాధానం చెప్పారు "హసీనా రాజీనామాకు కొన్ని వారాల ముందు బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న ఘటనల వెనుక విదేశీ శక్తుల ప్రమేయం ఉందా? ముఖ్యంగా పాక్ ప్రమేయం ఉందా? అని అడిగారు. ఈ విషయంలో అప్పుడే ఓ అంచనాకు రాలేమని, విచారణ చేస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. అయితే బంగ్లాదేశ్ ఆందోళనలకు మద్దతుగా ఓ పాక్ దౌత్యవేత్త తన సోషల్ మీడియాలో ప్రొఫైల్ పిక్‌ను నిత్యం మారుస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ విషయాన్ని పరిశీలిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్ నాటకీయ పరిణామాలను న్యూఢిల్లీ ముందే ఊహించిందా? అని రాహుల్ తన మూడో ప్రశ్న అడిగారు. పరిస్థితిని భారత్ గమనిస్తోందని జైశంకర్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, పొరుగు దేశం సంక్షోభాన్ని పరిష్కరించడంలో నరేంద్రమోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు పూర్తి మద్దతు ప్రకటించాయి.

## కవిత డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరణ

**ఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. సిబిఐ కోర్టులో తాను దాఖలుచ చేసిన డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. నిజానికి ఈ పిటిషన్ దాఖలు చేశారు కానీ వాదనలు వినిపించలేదు. పదే పదే వాయిదాలు కోరారు. సోమవారం కూడా ఈ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది.

అయితే సీనియర్ లాయర్లు రానందున కేసు వాయిదా వేయాలని కవిత తరపు లాయర్లు కోరారు. దీంతో న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఎట్టి పరిస్థితుల్లోనూ వాదనలు వినిపించాలన్నారు. అయితే మంగళవారమే పిటిషన్ ఉపసంహరించుకుంటామని కవిత లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు కూడా అంగీకరించింది. అయితే కవిత హఠాత్తుగా డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకోవడం ఆసక్తికరంగా మారింది. సిబిఐ చార్జిషీటులో లోపాలు ఉన్నాయని కవిత ప్రధానగా ఈ డీఫాల్ట్ బెయిల్ పిటి,న్ దాఖలు చేశారు. కానీ ఇటీవల సిబిఐ చార్జిషీటును కోర్టు పరిగణనలోకి తీసుకుంది.కోర్టే పరిగణనలోకి తీసుకున్నప్పుడు లోపాలు ఉంటాయని ఎలా అంటారని న్యాయస్థానం ప్రశ్నించి పిటిషన్‌ను డిస్మిస్ చేసే అవకాశాలు ఉన్నాయని ఆమె తరపు లాయర్లు అనకోవడం వల్లనే ఈ పిటిషన్ ఉపసంహరించుకున్నట్లుగా తెలుస్తోంది. తర్వాత అసలు బెయిల్ పిటిషన్‌పై వాదనల్లో ప్రభావం చూపకుండా ఉపసంహరించుకోవడమే మంచిదని అనుకున్నారని అంచనా వేస్తున్నారు.

మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో ఇడి అధికారులు కవితను మార్చి 15వ తేదీన హైదరాబాద్‌లోని ఆమె నివాసంలోనే అరెస్ట్ చేశారు. ఆమె ఇంట్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు అదే రోజు సాయంత్రం అదుపులోకి తీసుకుని ఢిల్లీ తరలించారు. అప్పటి నుంచి కొన్ని రోజుల పాటు ఆమె ఇడి కస్టడీలో ఉన్నారు.

ఆపై ఆమెను తీహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉంచారు. అనంతరం తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను సిబిఐ అధికారులు ఏప్రిల్ 11న అరెస్టు చేశారు. ఐదు నెలలుగా తీహార్ జైలులో ఉంటున్నారు.

మంగళ వారం తీహార్ జైల్లో ఉన్న కవితతో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కెటిఆర్, హరీశ్‌రావులు ములాఖత్ అయ్యారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో దర్యాప్తు పూర్తయిందని ఇటీవలే సిబిఐ కోర్టుకు తెలిపింది. ఇప్పుడు దర్యాప్తు పూర్తయినందున ఇక తనకు బెయిల్ ఇవ్వాలని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉండదని పూర్తి స్థాయి బెయిల్ కోసం ప్రయత్నం చేసే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. అయితే కవిత అటు ఇడి, ఇటు సిబిఐ కేసుల్లోనూ బెయిల్ తెచ్చుకోవాల్సి ఉంది. అలా అయితేనే ఆమె బయటకు రాగలరు. సిబిఐ కేసులో ఇం కా రాలేదు.

## భగ్గుమన్న బంగ్లా!

**బంగ్లాదేశ్:** 1971 నాటి బంగ్లా విముక్తి పోరాటంలో పాల్గొన్న వారిని ఇక్కడ యుద్ధవీరులుగా పేర్కొంటారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడింట ఒక వంతు వారి పిల్లలకు రిజర్వ్ చేశారు. మరికొన్ని ఉద్యోగాలు మహిళలు, మైనారిటీలు, వికలాంగులకు రిజర్వ్ అయి ఉంటాయి. యుద్ధవీరుల పిల్లల కోసం మూడింట ఒకవంతు పోస్టులు కేటాయించడం వివక్షతో కూడుకున్నదని, ప్రతిభ ఆధారంగానే రిక్రూట్‌మెంట్ జరగాలని కొందరు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. 2018లో ఇలాంటి నిరసనలే వెల్లువెత్తడంతో షేక్ హసీనా ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను రద్దు చేసింది. కానీ, ఆ కోటాను పునరుద్ధరించాలని 2024 జూన్ ప్రారంభంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు తాజా ఆందోళనలకు దారితీసింది. హైకోర్టు ఇచ్చిన ఆ ఆదేశాలను రద్దు చేయాలని అటార్నీ జనరల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో, తాజా విచారణ అనంతరం హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 93 శాతం ఉద్యోగాలను మెరిట్ ఆధారంగా ఇవ్వాలని, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు 5 శాతం, మైనార్టీలకు 1 శాతం, వికలాంగులు, థర్డ్ జెండర్‌లకు 1 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పింది. అయినా కూడా దేశంలో నిరసనలు ఆగలేదు. కోటా రద్దు డిమాండ్ను వదిలి షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి దిగిపోవాలన్న డిమాండ్‌తో నిరసనలు తీవ్ర రూపందాల్చాయి. అయిదు దశాబ్దాలుగా నిరుద్యోగం పీడిస్తోంది. ఉపాధి కోసం భారత్ కు ఖాందిసీకులుగా వలస పోతున్న దుస్థితి ఇంకా పెరుగుతూనే ఉంది. స్థానికంగా ఉపాధి లేదు. చేతిలో పని లేక .. ఇల్లుగడవని స్థితిలో దేశ జనాభాలో 5.8 శాతం మంది పేదరికంలో మగ్గిపోతున్నారు. 4.8 శాతానికి నిరుద్యోగం పెరిగింది. ఇవన్నీ కాకిలెక్కలే. ఇలా తమ చావు తాము చస్తుంటే%%.పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ విముక్తి కోసం 1971లో జరిగిన యుద్ధంలో పోరాడిన బంగ్లా దేశీయుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించే విధానాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు చాలా రోజులుగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈ ఆందోళనలు తీవ్ర స్థాయికి చేరాయి. బంగ్లాదేశ్ జనాభా 17 కోట్లకు పైగా ఉన్నారు. అందులో దాదాపు 3 కోట్లకు పైగా యువకులు నిరుద్యోగులుగా ఉండగా, వారిలో కొందరు విద్యకు దూరం అయ్యారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు 30 శాతం రిజర్వేషన్ కోటాను ప్రభుత్వం కొట్టేయాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చారు. కోర్టు ఆదేశాలనే తాము శిరసావహిస్తామని షేక్ హసీనా స్పష్టం చేశారు. విద్యార్థుల డిమాండ్లను నెరవేర్చేందుకు హసీనా నిరాకరించడంతో పరిస్థితి బాగా తీవ్రం అయింది. ప్రజాస్వామ్య దేశంలో నియతృత్వ పోకడపై ఎంత తిరుగుబాటు జరుగుతుందో .. బంగ్లాదేశ్ యువత నిరూపించింది. గత జూలై నెల నుంచి ఆరంభమైన ఆందోళన కాస్త.. హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు ప్రధాని హసీనా ఇంటిని ముట్టడించారు. చొరబడ్డారు. యువత అదుపు తప్పింది. ఇక సైన్యం తనపని తాను చేసింది. కాల్పులు తప్పలేదు. ఈ హింస కాండలో ఈ రెండు రోజుల్లో 109 మంది యువకులు చనిపోయారు. కానీ యువత ఆగ్రహజ్వాల ఆగలేదు. సైన్యం చేతులెత్తేసింది. ప్రధాని హసీనా భారత్ కు చేరుకుంది. మధ్యంతర ప్రభుత్వానికి బంగ్లాదేశ్ సైన్యం తలుపులు తెరిచింది. ఆదివారం (ఆగస్టు 4) జరిగిన ఘర్షణల్లో 14 మంది పోలీసు అధికారులు, మరో 68 మంది మరణించారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఇక్బాల్ కరీం భుయాన్ ప్రజలవైపే నిలబడ్డారు. దళాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ హత్యలను ఖండించారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ సాయుధ దళాలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయని అని పేర్కొన్నారు. ఇక చివరి నిరసనగా ఢాకాకు లాంగ్ మార్చ్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని ఇంటిని కూడా ముట్టడించారు. దీంతో షేక్ హసీనా దేశాన్ని విడిచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఇక యువత ఆగ్రహాన్ని చల్లార్చటానికి తాత్కాలిక ప్రభుత్వమే శరణ్యమని బంగ్లాదేశ్ మిలటరీ భావించింది. అయితే, సైన్యం, నియంతల చేతిలో తమ దేశాన్ని అప్పగించేది లేదని యువత భీష్మించింది. ఈ స్థితిలో నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగా తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహించడానికి అంగీకరించారని సమాచారం. విద్యార్థులపై ప్రభుత్వం అతిగా ప్రదర్శించిందని అందుకు మూల్యం చెల్లించుకున్నారని యూనస్ అన్నారు. విద్యార్థులు చేసిన ఈ త్యాగం తన బాధ్యతను మరింత పెంచిందని అభిప్రాయపడ్డారు. ఈయన మొదటి నుంచి షేక్ హసీనా పాలనను వ్యతిరేకిస్తున్నారు. ఆయన మధ్యంతర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తే ఓ నోబెల్ గ్రహీత దేశ పాలకుడు కావడం ప్రపంచ చరిత్రలో ఇదే తొలిసారి అవుతుంది. కాగా, బంగ్లాదేశాధ్యక్షుడు పార్లమెంట్ ను రద్దు చేశారు.. త్వరలోనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

**ఆమె చుట్టూ అన్నీ వివాదాలే..** ప్రజల గుండెల్నే అమ్మ ఒడిగా చేసుకుని బంగ్లాదేశ్ ప్రధానిగా ఎదిగిన హసీనా బేగం రాజకీయ భవిష్యత్తు అధోపాతానికి దిగజారిపోవటానికి కారణం.. ఆమె చుట్టూ అన్నీ వివాదాలే కనిపిస్తాయి. 2024 జనవరిలో బంగ్లాదేశ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఇటీవల జరిగిన హింసాత్మక ఆందోళనలు షేక్ హసీనాకు సవాల్‌గా మారాయి. వివాదాస్పదంగా జరిగిన ఎన్నికల్లో హసీనా పార్టీ వరుసగా నాలుగోసారి విజయం సాధించింది. కానీ ఆమె నిర్ణయాలే ఆమెను దెబ్బతీశాయి. రాజీనామా చేయాలంటూ షేక్ హసీనాపై ఒత్తిడి పెరిగినప్పటికీ.. ఆమె పట్టించుకోలేదు. ఆందోళనకారులను ఆమె టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వారిని కఠినంగా అణిచివేయడానికి సహకరించాలని కోరారు.

**సివిల్ సర్వీస్‌లోనూ కోటా రద్దు..** సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో కోటాను రద్దుచేయాలని ఢాకాతో పాటు ఇతర ప్రాంతాల్లో ఇటీవల మొదలైన ఆందోళనల తీవ్రత పెరిగి ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారాయి. కరోనా మహమ్మారి పరిస్థితుల నేపథ్యంలో భారీగా పెరిగిన జీవన వ్యయంతో బంగ్లాదేశ్ సతమతమవుతోంది. ఇటీవల ద్రవ్యోల్బణం రాకెట్ స్పీడుతో దూసుకుపోయింది. విదేశీ మారక నిల్వలు వేగంగా పడిపోయాయి. గత 8ఏళ్లలో విదేశీ రుణ భారం రెట్టింపయ్యింది. హసీనా ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలవల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శకులు ఆరోపించారు.

గతంలో బంగ్లాదేశ్ సాధించిన ఆర్థిక పురోగతి హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వానికి సన్నిహితంగా ఉన్నవారికి మాత్రమే సాయపడిందని, అవినీతి కారణంగానే ఇలా జరిగిందని కొందరు విమర్శించారు. అభివృద్ధి పేరుతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని, మానవహక్కులను అణచివేశారని, హసీనా పాలనలో రాజకీయ ప్రత్యర్థులు, విరోధులు, మీడియాపై తీవ్రస్థాయి అణిచివేత జరుగుతోందని ఆమె వ్యతిరేకులు ఆరోపించారు.బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రాజీనామా నేపథ్యంలో ఆమె కుమారుడు సాజీద్ వాజెద్ జాయ్ సైన్యానికి కీలకసూచన చేశారు. ఎన్నిక కానివారికి ప్రభుత్వాధికారం అప్పగించవద్దని సూచించారు.

## బంగ్లాదేశ్ అల్లర్లలో విదేశీ హస్తం ఉందా? : రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** గత 15 ఏళ్లుగా బంగ్లాదేశ్ ను పాలించిన ప్రధాని షేఖ్ హసీనా సోమవారం ప్రాణాలు చేతపట్టుకుని దేశం వదిలి ఇండియాకు చేరింది. అక్కడి మిలిటరీ దేశంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. బంగ్లాదేశ్ లో చెలరేగుతున్న అల్లర్లను అణచేయడానికి జులై నుంచే హసీనా ప్రభుత్వం ప్రయత్నించింది. ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనలు నాటి నుంచే మొదలయ్యాయి. ఇదిలావుండగా బంగ్లాదేశ్ లో ఆదివారం అల్లర్ల కారణంగా దాదాపు 100 మంది చనిపోయారు.బంగ్లాదేశ్ సమస్యపై అఖిలపక్ష సమావేశంలో, లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారతదేశ విదేశాంగ విధానం భవిష్యత్తు గురించి ఆందోళనలను లేవనెత్తారు, ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో ఇటీవల నెలకొన్న సంఘటనల వెలుగులో. ప్రభుత్వం వివరించిన తరువాత, జాతీయ ప్రయోజనాల కోసం తీసుకున్న చర్యలకు తన మద్దతును రాహుల్ గాంధీ వ్యక్తం చేశారు. 'ఈ సంఘటనలో విదేశీ శక్తుల ప్రమేయం ఉందా?' అని కూడా ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీల స్థితిగతుల గురించి ఆందోళనలను వ్యక్తం చేస్తూ, వారి ఆస్తులపై దాడుల నివేదికలను కోరారు.

ప్రిఫరెన్షియల్ జాబ్ కోటాలకు వ్యతిరేకంగా మొదట నిరసనలు మొదలయ్యాయి. తర్వాత అది తీవ్ర సమ్మెలకు దారితీశాయి. పైగా ప్రధాని హసీనా రాజీనామా చేయాలన్న డిమాండ్ వరకు వెళ్లాయి. చివరికి భయాందోళనలతో షేఖ్ హసీనా దేశం వదిలి ఇండియా చేరుకున్నారు. ఇదిలావుండగా అధ్యక్షుడు ముహమ్మద్ షాబుద్దీన్ త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పార్లమెంటును రద్దు చేయడమేకాక, మాజీ ప్రధాని ఖాలీదా జియాను నిర్బంధం నుంచి విడుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుండగా షేఖ్ హసీనా రాజీనామా చేసి, దేశం వదిలిపోయాక బంగ్లాదేశ్ కు ఇచ్చిన రుణంపై ఎలాంటి ప్రభావం పడనున్నదానిపై ప్రపంచ బ్యాంకు అంచనాలు వేస్తున్నది. మరోవైపు పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దులు సురక్షితంగా ఉన్నట్లు పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద్ బోస్ హామీ ఇచ్చారు.

## అంబానీల ఇంట పెళ్లికి ప్రియాంక గాంధీ వెళ్లలేదు

**ఢిల్లీ:** ముకేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వివాహ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హజరైనట్లు బిజెపి ఎంపి నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఖండించారు. ప్రియాంక గాంధీ ఆ వివాహానికి హారుకాలేదని, అసలు ఆ సమయంలో ఆమె దేశంలోనే లేరని వారు స్పష్టం చేశారు. నిషికాంత్ దూబే సోమవారం లోక్‌సభలో మాట్లాడుతూ అంబానీల ఇంట పెళ్లికి ప్రియాంక గాంధీ హాజరయ్యారంటూ అబద్ధాలు చెప్పారని కాంగ్రెస్ ఎంపి, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్ వేదికగా విమర్శించారు. అంతేగాక వేణుగోపాల్ లోక్‌సభలో ఈ అంశాన్ని మంగళవారం ప్రస్తావిస్తూ బిజెపి ఎంపీలకు అబద్ధాలు చెప్పడమే అలవాటుగా మారిందని ఆరోపించారు.

ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలె కాంగ్రెస్ ఎంపి వాదనతో ఏకీభవిస్తూ ఒకవేళ ఆ పెళ్లి హాజరైనప్పటికీ తప్పేమిటని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా అంబానీల ఇంట పెళ్లికి హాజరయ్యారని ఆమె తెలిపారు. బిజెపి ఎంపి నిషికాంత్ దూబే లోక్‌సభలో పచ్చి అబద్ధం ఆడారని ఆమె ఆరోపించారు. ప్రియాంక ఆ పెళ్లికి వెళ్లలేదని, ఆ సమయంలో ఆమె దేశంలోనే లేరని, ప్రతి ఒక్కరిని నీడలా వెంబడించే హోం మంత్రి(అమిత్ షా)కి ఈ విషయం తెలియకపోయే అవకాశమే లేదని కెసి వేణుగోపాల్ విమర్శించారు. నకిలీ డిగ్రీ పొందిన దూబేకు అబ్ధాలు చెప్పే రోగం కూడా ఉందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం లోక్‌సభ సభ్యురాలు కాని ప్రియాంక గాంధీ పేరును సభలో ప్రస్తావించడం హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయన విమర్శించారు. అబద్ధాలు చెప్పినందుకు నిషికాంత్ దూబే బహిరంగం క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఆయన పేరును నిషికాంత్ దూబే కాక నిషికాంత్ ఝూటేగా మార్చుకోవాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. అనంత్ అంబానీ వివాహానికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కూడా వెళ్లలేదు.

## ఏపీలో యూట్యూబ్ అకాడమీ...

**అమరావతి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ యూట్యూబ్ గ్లోబల్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఆసియా పసిఫిక్ హెడ్ సంజయ్ గుప్తాలతో ఆన్ లైన్ లో సమావేశమయ్యారు. ఏపీలో స్థానిక భాగస్వామ్యంతో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు చేయడంపై చంద్రబాబు వారితో చర్చించారు. ఈ సమావేశం ఎంతో సంతోషం కలిగించిందని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), కంటెంట్ డెవలప్ మెంట్, స్కిల్ డెవలప్ మెంట్, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ లను ప్రోత్సహించేలా ఈ యూట్యూబ్ అకాడమీ ఉండాలని అభిలషిస్తున్నట్టు తెలిపారు. అంతేకాకుండా, ఏపీ రాజధాని అమరావతిలో మీడియా సిటీ ఏర్పాటుకు సాంకేతిక మద్దతును అందించే దిశగా పలు విధానాలను పరిశీలించామని చంద్రబాబు తన ట్వీట్ లో వివరించారు. అమరావతి రాజధానిలో భాగంగా మొత్తం 9 థీమ్ సిటీలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు సంకల్పించారు. వాటిలో ఒకటి మీడియా సిటీ.ఏపీలో యూట్యూబ్ అకాడెమీ ఏర్పాటు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చలు జరుపుతున్నారు.

ఆన్ లైన్ ద్వారా యూట్యూబ్ గ్లోబల్ సీఈవోతో ఆన్ లైన్ చర్చలు జరిపినట్లు సీఎం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు యూట్యూబ్ ను ఆహ్వానించారు.

యూట్యూబ్ గ్లోబల్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఎపిఎసి హెడ్ సంజయ్ గుప్తాలతో చంద్రబాబు నాయుడు మంగళవారం ఆన్ లైన్ సమావేశం నిర్వహించారు.లోకల్ పార్టనర్లతో కలిసి యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ఆయన వారిని ఆహ్వానించారు. కంటెంట్, స్కిల్ డెలవప్‌మెంట్, ఏఐ, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ వంటి వాటిపై ప్రత్యేకంగా అకాడమీలో పరిశోధనలు చేయవచ్చున్నారు. అమరావతిలో భాగమైన మీడియా సిటీలో దీనిని ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆహ్వానించారు.

## విద్యా సంస్థలలో హిజబ్ నిషేధంపై విచారణ చేపట్టనున్న సుప్రీం

**ఢిల్లీ:** కాలేజ్ క్యాంపస్ లోపల హిజబ్, బురా, నఖాబ్ ధరించడా న్ని నిషేధిస్తూ ఒక ముంబై కళాశాల యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని బాంబే హైకోర్టు సమర్థించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారణ కోసం లిస్టింగ్ చేయాలని ఆదేశించినట్లు సుప్రీంకోర్టు మంగళవారం తెలిపింది. చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన ఎన్‌డి ఆచార్య, డికె మరతాఏ కళాశాలలో హిజబ్, బురా, నఖాబ్ ధారణను నిషేధించారు. అయితే దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లలో జోక్యం చేసుకోలేమని, ఆ నిబంధనలను విద్యార్థుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా పరిగణించలేమని జూన్ 26న బాంబే హైకోర్టు తెలిపింది. క్రమశిక్షణను పాటించాలన్న ఉద్దేశంతోనే డ్రెస్ కోడ్ అమలు చేస్తారని, ఇది విద్యా సంస్థ పాలన,స్థాపనకు సంబంధించి కళాశాల యాజమాన్యానికి ఉన్న ప్రాథమిక హక్కని హైకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది. మంగళవారం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్డీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల తో కూడిన ధర్మాసనం ఎదుట న్యాయవాది అబీహా జైదీ ఈ పిటిషన్‌ను ప్రస్తావిస్తూ అత్యవసరంగా దీనిపై విచారణ చేపట్టాలని అర్థించారు.

దీనికి ధర్మాసనం స్పందిస్తూ ఈ పిటిషన్ విచారణ బాధ్యతను వేరే ధర్మాసనానికి అప్పగించామని, త్వరలోనే ఇది లిస్టింగ్ అవుతుందని ధర్మాసనం తెలిపింది.ఆ విద్యా సంస్థలు జారీచేసిన ఆదేశాలలోని చట్టబద్ధతను సుప్రీంకోర్టు పరిశీలించనున్నది.

## అక్రెడిటేషన్‌లో ఏబీసీడీ కేటగిరీలేంటీ?

పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న హై కోర్టు 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతా వారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శ కాలు రూపొందించాలి' అని హై కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## త్రాగునీరు, వర్షపు నీటిని వృధా చేయరాదు: మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్





**శంకర్‌పల్లి: ఆగస్టు 06:(డైలీ రిపోర్ట్):** త్రాగునీరు వర్షపు నీటిని వృధా చేయరాదని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 2వ రోజు మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీరు వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవధారమైన నీటిని వృధా చేయరాదని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులు అర్పించిన ఎంపీడీవో వెంకయ్య గౌడ్



**శంకర్‌పల్లి: ఆగస్టు 06: (డైలీ రిపోర్ట్):** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి దశ ఉద్యమానికి ఊపిరి


### - మలిదశ ఉద్యమానికి దిక్సూచి

◆ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ఎంతో మందికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ...అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి ఆగస్టు 06 ( డైలీ రిపోర్ట్) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని స్థానిక అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం ఆచార్య జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ గారు ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజ రాణి, కలెక్టరేట్ ఏ ఓ పరమేష్ సంబంధిత అధికారులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్‌లో బోల్తాపడ్డ బస్సు.. చిన్నారులకు గాయాలు..!



హైదరాబాద్ నగర పరిధి కాటేదాన్‌లో ఓ ప్రైవేటు పాఠశాలలో బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్కూల్ యాజమాన్యం పిల్లలను సమీపంలోని ఆసుపత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నది. బస్సు బోల్తాపడిన సమయంలో బస్‌లో దాదాపు 40 మంది వరకు విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తున్నది. ఘటనలో 30 మంది విద్యార్థులకు గాయాలయ్యాయని సమాచారం. ఇందులో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తున్నది. బస్ బోల్తాపడడానికి కారణం బ్రేక్ ఫెయిల్ కారణమని, దాంతోనే అదుపుతప్పి బోల్తాపడినట్లు స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## పరిశుభ్రత పచ్చదనం మనందరి బాధ్యత: చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



**శంకర్‌పల్లి: ఆగస్టు 06:(డైలీ రిపోర్ట్):** మన ఇంటితో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలను సంరక్షిస్తే మనం పర్యావరణాన్ని రక్షించుకున్నట్లేనని తెలిపారు. ఎవరైనా మొక్కను నరకడమంటే మనిషిని చంపడంతో సమానమని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, డిఎల్ పిఓ సతీష్, ఏఈ ఆర్ డబ్ల్యూఎస్, ఏపీవో నాగభూషణం, ఏపిఎం భీమయ్య, టిఏ లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.


## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: మంత్రి దామోదర్ రాజనర్సింహ

◆ ఆందోల్ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, కస్తూరిబా పాఠశాల ఆకస్మిక తనిఖీ నిర్వహించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. ◆ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు. ◆ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ◆ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి. ◆ వసతి గృహం కస్తూర్బా పాఠశాల నుండి ప్రతిరోజూ చెత్త సేకరణ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశం. ◆ 60 రోజుల్లో మౌలిక వసతులు మెరుగు పడేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి అధికారులకు ఆదేశం.









**సంగారెడ్డి ఆగస్టు, 06(డైలీ రిపోర్ట్):** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు కస్తూర్బా పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల లను వసతి గృహంను, కస్తూరిబా పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు . విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందికి తమ తీరు మార్చుకోవాలని విద్యార్థులకు అసౌకర్యం కలవకుండా ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలోని వంటగదిని పరిశీలించారు. గురుకులానికి కావలసిన మాడ్రన్ కిచెన్, కంప్యూటర్ల పరికరాలు, డిజిటల్ తరగతులకు సంబంధించిన పరికరాలు ఏర్పాటుకు 60 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు .

ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు కళాశాలలో కస్తూర్బా పాఠశాలలో రోజువారి చెత్త సేకరణ చేసి డంప్ యార్డుకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ కళాశాల ప్రాంగణంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మొక్కలు నాటారు. తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ సమస్య పరిష్కారం చేయడంతో పాటు పచ్చదనం పెంపొందించడం కోసం మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమం విజయవంతం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని యువజన సంఘాల సభ్యులను మహిళా సంఘాల సభ్యులను భాగస్వామ్యం కావాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు కళాశాల ప్రిన్సిపాల్ బి ఎల్ సద్గుణ మేరీ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 4.8 కేజీల బంగారం పట్టివేత





**మునిపల్లి ఆగస్టు, 06( డైలీ రిపోర్ట్ ):** మహారాష్ట్రలోని ముంబై నుంచి ఆరెంజ్ ట్రావెల్స్ లో అక్రమంగా తరలిస్తున్న 4.8 కేజీల బంగారాన్ని మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు.

ఇందుకు సంబంధించి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ దుబ్బాక శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోవా, ముంబై ప్రాంతాల నుంచి అక్రమంగా బంగారం వస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు. అయితే ముంబై నుంచి ఆరెంజ్ ట్రావెల్స్ ని తనిఖీ చేయగా ముంబైకి చెందిన పూర్ణ చంద్రేష్ అనే వ్యక్తి వద్ద 4.8 కేజీల బంగారం ఉన్నట్టు నిర్ధారించారు.

బంగారం సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలో సిబ్బంది అరుణ జ్యోతి, నవ్య జ్యోతి, సాయి, రాజేష్ తదితరులు ఉన్నారు.



# జాన్వీ మెడలో ఆభరణాలు జిగేల్



చుట్టమేలే.. అంటూ చలి జ్వరం పుట్టించింది జాన్వీ కపూర్. తెలుగు లోగిళ్లలోకి చుట్టంలా అడుగుపెడుతున్న శ్రీదేవి గారాల తనయకు యంగ్ టైగర్ ఎన్టీఆర్– కొరటాల బృందం ఘనమైన స్వాగతమే పలుకుతున్నారు. దేవర షూటింగ్ పూర్తయింది. సెప్టెంబర్ చివరిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇంతలోనే ఈ సినిమా నుంచి విడుదలైన రెండు సింగిల్స్ యూత్ హార్ట్ ని టచ్ చేసాయి. ముఖ్యంగా జాన్వీ కపూర్– తారక్ జంటపై చుట్టమేలే రొమాంటిక్ మెలోడీ యువహృదయాల్లో గిలిగింతలు పెట్టింది. మామ్ శ్రీదేవికి సిసలైన నటవారసులు జాన్వీ అంటూ కితాబిచ్చే లెవల్లో ఎంతో అందంగా కనిపించిన జాన్వీ తన డ్యాన్సింగ్ స్టైల్ తోను మతులు చెడగొట్టింది. ఈ పాటలో జాన్వీ అందం చందం నటనకు మంత్రముగ్ధుడైన ప్రియుడు శిఖర్ పహారియా సైతం వ్వావ్ అంటూ ఉత్సాహం ప్రదర్శించాడు. జాన్వీ–ఎన్టీఆర్ డ్యాన్సింగ్ క్లిప్స్ ఇప్పుడు వెబ్ ని హీటెక్కిస్తు న్నాయి. ఇటీవలి కాలంలో ఇంతగా వైరల్ అయిన మరో క్లిప్ లేదు. జాన్వీ ఈ పాటలో పద్ధతిగా చీర రవికెలో అందంగా కనిపించింది. కొంచెం ఘాటుగానే అందాలను ఆరబోసింది. అయితే అందుకు భిన్నంగా ఇప్పుడు రిచ్ యాంబియెన్స్.. అల్ట్రా రిచ్ ప్రిన్సెస్ తరహా లుక్ తో ప్రత్యక్షమైంది. ప్రఖ్యాత పీకాక్ మ్యాగజైన్ కవర్ పేజీ కోసం జాన్వీ ఈ ఫోటోషూట్ లో పాల్గొంది. తాజాగా రివీలైన ఫోటోలో పింక్ లెహంగాలో జాన్వీ ముగ్ధ మనోహర రూపం హృదయాలను దోచుకుంది. ఇక క్రిస్టల్స్ డైమండ్స్ తో రూపొందించిన డిజైనర్ టాప్‌లో జాన్వీ అందచందాలు మతులు చెడగొడుతు న్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో దుమ్ము రేపుతోంది. ఫిదా అవుతున్న ఫ్యాన్స్ పీకాక్ ఇంటర్వ్యూలో జాన్వీ తన షూటింగ్ ల అనుభవం గురించి వెల్లడించి ంది. ఒక పాత్రలో లోతుగా లీనమవ్వడం మానసికంగా బాధ కలిగించవచ్చని నేను అంగీకరిస్తున్నాను. షూట్ తర్వాత స్విచ్ ఆఫ్ చేసి, రియాలిటీకి తిరిగి రావడానికి ఒక పద్ధతిని కలిగి ఉండటం ముఖ్యం. నా పాత్ర, నా వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం. నా కుటుంబం, స్నేహితులు, అభిరుచులు నన్ను చుట్టుముట్టినప్పుడు నేను ఆ రీసెట్ బటన్‌ను పోస్ట్–ప్యాక్–అప్‌ని నొక్కడానికి ప్రయత్నిస్తాను. ఇది మానసికంగా బ్రేక్ అవ్వడానికి .. తిరిగి రీఛార్జ్ చేయడానికి నాకు సహాయపడుతుంది అని వెల్లడించింది. జూలై–ఆగస్టు–సెప్టెంబర్ 2024 త్రైమాసిక సంచికకు మా కవర్‌స్టార్ జాన్వీ కపూర్ అని పీకాక్ వెల్లడించింది. జాన్వీ సినీరంగంలో ఆరు సంవత్సరాల పాటు సాగించిన ప్రయాణం,.. తన ఎక్సలెన్స్ గురించి.. మంచి సినిమాని అందించడం కోసం ఎడతెగని అన్వేషణ గురించి ఈ కవర్ స్టోరి వెల్లడిస్తుంది. నాయికా ప్రధాన చిత్రాల ఛాంపియన్‌గా కెరీర్ ప్రారంభంలో కొన్ని శక్తివంతమైన పాత్రలను పోషించింది. జాన్వీ గొప్ప నటి..తన ప్రయాణాన్ని ఇంకా పరిణతితో కొనసాగించడానికి సిద్ధంగా ఉంది. ప్రతి కొత్త సవాలును ఉత్సాహంగా, కృతజ్ఞతతో స్వీకరించింది. ది పీకాక్ మ్యాగజైన్ ఇంటర్వ్యూలో జాన్వీ భవిష్యత్ కలల గురించి ప్రస్తావించారు. జాన్వీ ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ టాలీవుడ్ సినిమాల్లో నటిస్తోంది. ఓవైపు ఎన్టీఆర్ తో దేవర చిత్రీకరణ పూర్తి చేస్తూనే రామ్ చరణ్– బుచ్చిబాబు సినిమాని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

# హోటల్ గదిలో 'జీఎస్టీ' డైరెక్టర్ ఆత్మహత్య!

టాలీవుడ్ డైరెక్టర్ కొమారి జానయ్య అలియాస్ జానకీరామ్ (44) హోటల్ రూమ్ లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కూకట్ పల్లి భాగ్యనగరి కోలనీలోని ఆనంద్ ఇన్ ఓయో లాడ్స్ లో ఫ్యాన్ కి ఉరేసుకుని మరణించాడు. హోటల్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జానయ్య చెకౌట్ చేయాల్సిన సమయం దగ్గరపడటంతో లాడ్జి సిబ్బంది గది తలుపులు తట్టగా ఎంతకీ తీయలేదు. దీంతో అనుమానం వచ్చి కిటికీ నుంచి చూడగా ఫ్యాన్ కి ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. లాడ్జికి ఒక్కడే వచ్చాడా? అతనితో పాటు ఇంకేవరైనా వచ్చారా? ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన ఆది వారమే చోటు విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ద

కొమారి జానయ్య సొంతంగా తోలుబొమ్మల సిత్రాలు బ్యానర్ స్థాపించారు. 'జీఎస్టీ' అనే చిత్రాన్ని తానే స్వీయా దర్శకత్వంలో సొంత బ్యానర్ పై నిర్మించారు.జానకీ రామ్ ది నాగర్ కర్నూల్. కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు సమాచారం. జీఎస్టీ సినిమా అతడిని ఆర్థికంగా మరింత ఇబ్బందులకు గురి చేసినట్లు వినిపిస్తుంది. 2021 లో రిలీజ్ అయిన సినిమా పెద్దగా ఆడలేదు. దీంతో సినిమాకి నష్టాలు తప్పలేదు. సొంత బ్యానర్ లో సినిమా కాబట్టి నష్టం మొత్తం మోయాల్సిన పరిస్థితి. దీంతో అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయాలు పోలీసులు, కుటుంబ సభ్యులు ధృవీకరించాల్సి ఉంది. జి ఎస్ టి అంటే గాడ్, సైతాన్, టెక్నాలజీ. ప్రస్తుత ప్రపంచంలో భక్తి పేరుతో సైతాన్ పేరుతో ఎన్నో దారుణాలు జరుగుతున్నాయి.






టెక్నాలజీ లో అప్ డేట్ కాకపోవడం వల్లనే అలాంటివి జరుగుతున్నాయని చెప్పే వాళ్ళు కూడా లేకపోలేదు. వాటన్నిటికీ సమాధానంగా జి ఎస్ టి ని తెరకెక్కిస్తున్నట్లో రిలీజ్ సమయంలో జానకీరామ్ తెలిపారు.

# యానిమల్ బ్యూటీ సెన్సేషనల్ క్లిక్స్



పోస్టర్ బాయ్స్ సినిమాతో హిందీ సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ తృప్తి డిమ్రి. ఈ అమ్మడు ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా సరైన అవకాశాలు రాలేదు అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా సందీప్ రెడ్డి వంగ ఈమెకు యానిమల్ సినిమాలో ఛాన్స్ ఇచ్చాడు. రణబీర్ కపూర్ తో ఈ అమ్మడు చేసిన రొమాన్స్ కారణంగానే అంతటి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది అంటూ చాలా మంది కామెంట్స్ చేశారు. ఉమెన్ లిస్ లో ఇండియా లో 20 వ స్థానంలో నిలిచిన ఈ అమ్మడు మెల్ల మెల్లగా ఇండస్ట్రీలో గుర్తింపును దక్కించుకుంటూ, ఆఫర్లు సొంతం చేసుకుంటూ వచ్చింది. యానిమల్ సినిమాతో ఈ అమ్మడి కెరీర్ యూటర్న్ తీసుకున్నంత స్పీడ్ అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడి చేతికి ఎక్కువ సినిమాలు వచ్చాయి. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న ఈ అమ్మడు తాజాగా విక్కీ కౌశల్ కి జోడీగా బ్యాడ్ న్యూస్ సినిమాలో నటించింది. విక్కీ కౌశల్ తో ఈ అమ్మడు చేసిన బ్యాడ్ న్యూస్ సినిమాలోని తోబతోబ సాంగ్ బాగా పాపులర్ అయిన విషయం తెల్సిందే. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా కూడా ఈ పాటకు డాన్స్ లు చేస్తున్నారు. విక్కీ కౌశల్ అద్భుతమైన స్టెప్స్ ను ఈ పాటకు వేశాడు అంటూ విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించిన విషయం తెల్సిందే. ఎంతో మంది విక్కీ కౌశల్ వేసిన స్టెప్స్ ను అనుకరించడం ద్వారా సోషల్ మీడియాలో వైరల్ అయ్యారు. ఇప్పుడు ఆ పాటకు సంబంధించిన స్టిల్స్ ను తృప్తి డిమ్రి షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. చాలా అందమైన ఈ అమ్మడు పాట కోసం మరింత అందంగా కనిపించేందుకు ఔట్ ఫిట్ లో అలరించింది. అంతే కాకుండా ఈ అమ్మడు విక్కీ కౌశల్ కి ఏమాత్రం తగ్గకుండా నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తుందని, డాన్స్ విషయంలో కూడా దుమ్ము రేపింది అంటూ పలువురు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి గ్రేస్ ఉన్న డాన్సర్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తే ఎప్పటిలాగే కొందరు మాత్రం ఈ అమ్మడి డాన్స్ ను ట్రోల్ చేస్తున్నారు. ట్రోల్స్ ను పట్టించుకోకుండా ఈ అమ్మడు సోషల్ మీడియాలో తోబతోబ సాంగ్ కి సంబంధించిన స్టిల్స్ మరియు మేకింగ్ వీడియోను షేర్ చేస్తూనే ఉంది. ముందు ముందు వీరిద్దరి కాంబోలో పలు సినిమాలు రావాలని అలాగే మంచి పాటలు కూడా రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# యానిమల్ అబ్రార్‌కి అటువంటి సమస్య!



యానిమల్ లో అబ్రార్ గా క్రూరమైన పాత్రలో నటించాడు బాబి డియోల్. భార్యపైనే అత్యాచారానికి పాల్పడే, రక్తపాతం సృష్టించే ప్రమాదకారిగా నటించాడు. ఒక మూగవాడు ఇంత క్రూరంగా చేస్తాడా? అనిపించేంతగా అబ్రార్ పాత్రలో లీనమైపోయాడు. అందుకే ఇప్పుడు బాబి డియోల్ పేరు ఉత్తరాదితో పాటు దక్షిణాదినా మార్మోగుతోంది. దశాబ్దం పాటు సాగిన అతడి హిందీ సినీకెరీర్ ఇవ్వలేనిది ఒక్క యానిమల్ ఇచ్చిందంటే అతిశయోక్తి కాదు.ప్రస్తుతం సూర్య, నందమూరి బాలకృష్ణ సహా పలువురు టాప్ హీరోల సినిమాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నాడు. బాబి కెరీర్ గ్రాఫ్ అమాంతం స్కైహైలోకి రీచ్ అయింది. అయితే డియోల్ తాజా ఇంటర్వ్యూలో తనకు అజీర్తి ఉందని దానికి కారణం ఏమిటో కనిపెట్టానని తెలిపాడు. తాను ప్రతిరోజూ 7–8 గ్లాసుల పాలు తాగేవాడినని బాబీ డియోల్ చెప్పాడు.. నాకు జీర్ణ సమస్యలు ఎందుకు ఉండేవో ఇప్పుడు అర్థమైంది!అని కూడా సరదాగా నవ్వేశాడు.డడియోల్ కుటుంబీకులు ఒరిజినల్ పంజాబీలు.. ఆహారంపై పంజాబీల అపారమైన ప్రేమ గురించి తెలిసినదే. వారు ఆహారప్రియులు. బాబీ డియోల్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రతిరోజూ 7–8 గ్లాసుల పాలు తాగేవాడిని అని తెలిపాడు. జీర్ణ సమస్యలను ప్రస్తావించాడు. అంతే కాదు, పాలు తాగడానికి తన వద్ద ప్రత్యేకమైన గ్లాసు కూడా ఉందని కూడా వెల్లడించాడు. నేను ఎప్పుడూ ఎక్కువ పాలు పొందాలని ఎప్పుడూ ఎత్తైన గ్లాసు కోసం వెతుకుతాను. మా నాన్న (ధర్మేంద్ర)కి బహుమతిగా ఇచ్చిన ఒక ప్రత్యేక గాజు గ్లాసు నా దగ్గర ఉంది. కాబట్టి ఇది నా గ్లాస్ అని పాలు వొంపేవాడినిఅని బాబి అన్నారు. అజీర్తికి కారణం తెలిసింది గనుక ఇప్పుడు అతడు ఒక గ్లాస్ పాలు తాగుతున్నాడట.

**అతి సర్వత్రా వర్జేయత్:** అయితే మితిమీరి పాలు తాగితే ఏమవుతుంది? అంటే.. గురుగ్రామ్‌లోని పరాస్ హెల్త్‌లోని డైటెటిక్స్ విభాగం చీఫ్ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ నీలిమా బిష్ట్ మాట్లాడుతూ రోజూ 7–8 గ్లాసుల పాలు తీసుకోవడం వల్ల పిల్లలపై ఒకరకంగా.. పెద్దలపై మరో రకంగా ప్రభావం ఉంటుంది. పిల్లలకు, పాలు కాల్షియం, విటమిన్ డి , ప్రొటీన్ చాలా అవసరం. ఎముకల పెరుగుదల అభివృద్ధికి పాలు తోడ్పడతాయి. అయినప్పటికీ అధికంగా తీసుకోవడం వల్ల బరువు పెరుగుట .. లాక్టోస్ అసహనం వంటి జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు అని చెప్పారు. ఎక్కువ పాలు తాగే పెద్దలు అధిక సంతృప్త కొవ్వు పదార్థం కారణంగా గుండె జబ్బులు పెరిగే ప్రమాదాన్ని ఎదుర్కోవచ్చని వైద్యులు హెచ్చరించారు. మొత్తం పాలలో సంతృప్త కొవ్వు ఉంటుంది. ఇది మన ట్రైగ్లిజరైడ్ స్థాయిలను ప్రభావితం చేస్తుంది. కాలక్రమేణా ఎలివేటెడ్ ట్రైగ్లిజరైడ్ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుందని డాక్టర్ వర్మ వివరించారు.



# పూజా బేబీ అబ్సర్వేషన్‌కి ఫ్యాన్స్ ఫిదా..?

టాలీవుడ్ లో మొదటి రెండు సినిమాలతో ఐరన్ లెగ్ అనిపించుకున్న పూజా హెగ్డే కాస్త దువ్వాడ జగన్నాథం నుంచి లక్కీ బేబీ గా మారిపోయింది. అమ్మడు తొడల ప్రదర్శనకు తెలుగు ఆడియన్స్ హృదయాల్లో గుడి కట్టేశారని చెప్పొచ్చు. అభినయంలో అటు ఇటుగా ఉన్నా గ్లామర్ షోలో తగ్గేదేలే అనిపించేస్తున్న పూజా హెగ్డే తెలుగు కెరీర్ మాత్రం ఓ రేంజ్ లో కొనసాగుతుంది. అల్లు అర్జున్ తో మొదలు పెట్టి టాలీవుడ్ స్టార్ హీరోలందరితో కలిసి నటించింది ఈ బుట్ట బొమ్మ.కలిసి నటించడే కాదు ఏ స్టార్ హీరోలో ఎలాంటి బెస్ట్ క్వాలిటీ ఉందో పట్టేసింది అమ్మడు. తను నటించిన సల్మాన్ ఖాన్ కిసి కా భాయ్ కిసి కి జాన్ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ లో పాల్గొన్నది పూజా హెగ్డే సల్మాన్ తో సినిమా చేయడం సూపర్ హ్యాపీ అని చెప్పిన పూజా హెగ్డే తెలుగు స్టార్స్ గురించి ఆసక్తికరమైన కామెంట్స్ చేసింది.ప్రస్తుతం మహేష్ తో మరోసారి కలిసి జత కడుతుంది పూజా. ఆల్రెడీ మహర్షి సినిమాలో మహేష్ తో నటించింది అమ్మడు. మహేష్ వాయిస్ మాడ్యులేషన్ కి తను పెద్ద అభిమానిని అంటుంది పూజ. మహేష్ ఒక అద్భుతమైన నటుడని చెబుతుంది. మహేష్ 28 సినిమాలో లుక్స్ చాలా కొత్తగా ఉంటాయని చెప్పుకొచ్చింది.

ఇక ఎన్.టి.ఆర్ తో కలిసి అరవింద సమేత సినిమా చేసిన పూజా హెగ్డే తారక్ గురించి కూడా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఎన్.టి.ఆర్ కు తెలుగు బాగా వస్తుందని.. బాగా మాట్లాడుతాడని.. ఎంత పెద్ద డైలాగ్ అయినా సరే ఇలా చూసి అలా చెప్పేస్తాడని అన్నది పూజ.ఎన్.టి.ఆర్ సెట్ లో ఉంటే ఎంతో హుషారుగా ఉంటుందని అంటుంది. ఇక బన్నీతో సినిమా చేయడం చాలా సరదాగా ఉంటుందని చెబుతుంది పూజ.. అల్లు అర్జున్ తో అమ్మడు రెండు సినిమాల్లో నటించింది. సామజవరగమన షూటింగ్ క్షణాలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటా అంటుంది. మొత్తానికి కలిసి నటించడమే కాదు ఆ స్టార్స్ దగ్గర ఉన్న మంచి విషయాలను తెలుసుకుంది పూజా. మహేష్ ఎన్.టి.ఆర్ అల్లు అర్జున్ లు మాత్రమే కాదు ప్రభాస్ చరణ్ లతో కూడా పూజా హెగ్డే స్క్రీన్ షేర్ చేసుకుంది. ప్రభాస్ తో రాధే శ్యామ్ చేసిన అమ్మడు చరణ్ తో రంగస్థలం లో ఒక స్పెషల్ సాంగ్.. ఆచార్యలో ప్రేమికురాలిగా నటించింది.